జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 5 | ఏప్రిల్, 2025 | పేజీలు 5



## పాఠశాలలో నూతన ఆడిటోరియం ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి)** ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో నూతన ఆడిటోరియం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రికి ఘన స్వాగతం పలికిన పాఠశాల యాజమాన్యం రిబ్బన్ కటింగ్ అనంతరం కాసేపు సరదాగా షటిల్ ఆడిన మంత్రి పొంగులేటి చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమని గుర్తించి వారి కోసం ప్రత్యేకమైన ఆడిటోరియాన్ని ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందించిన మంత్రి ఎంపీగా గెలిచినప్పటి నుంచే పాఠశాలతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్న మంత్రి పొంగులేటి.

## రేషన్ షాపులకు సన్నబియ్యం రవాణా

# వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా

నూతన రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి – మిగతా 2లో

## బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి** ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్‌కానిస్టేబుల్ బి.పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్ గ్రేసియా చెక్కును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. శాఖపరంగా ఎటు వంటి సహాయ సహకారాలు అందిం చేందుకైన అధికారులు అందు బాటు లోవుంటారన్నారు. పోలీసు కుటుంబా లకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి

4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల

బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

# యాసంగిలోనూ సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తాం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** యాసంగి పంట కొనుగోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ – మిగతా 3లో



## అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన

నాణ్యమైన ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధనకు అవకాశం

వైరా పట్టణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంకు అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

4లో



# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును నిరసిస్తూ పట్టణంలో ముస్లింల ర్యాలీ

### సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ సిపిఎం

**సత్తుపల్లి, ఏప్రియల్ 4 (ప్రజా జ్యోతి) :** పట్టణంలో స్థానిక జామే మసీదు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పార్ల మెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును నిరసిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహ రించుకోవాలని, మోడీ నియంతృత్వ , నిరంకుశ విధానాలు మానుకో వాలని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వ హించారు. దేవుడి పేరుతో దానం చేసిన ఆస్తుల కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పెత్తనం చెలాయించి కార్పోరేట్ లకు దోచి పెట్టడానికి ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని,ర్యాలీ లో పాల్గొన్న నేతలు విమర్శించారు.ర్యాలీ అనంతరం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దారుకు వినతిపత్రం అందజేశారు.ఈ ర్యాలీకి సంఘీభావంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ తదితర పార్టీలు మద్దతు ప్రకటించాయి.



# సమగ్రాభివృద్ధి తుమ్మలలి లక్ష్యం : మేయర్ నీరజ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సమగ్ర అభివృద్ధి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. తుమ్మల చొరవతో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు ఖమ్మం నగరంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారి ఇంటి దగ్గరికి వెళ్లి పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఆయా డివిజన్లో జరిగింది. ట్రంక్ రోడ్‌లోని వాసవి అమ్మవారి టెంపుల్ ముందు చలివేంద్రంనులి లినీరజ ప్రారంభించారు.ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ కాణిపాక విగ్నేశ్వర ఉత్సవ కమిటీ, తారకరామా ఆటోనగర్ వారిని ఆమె అభినందించారు. పనుల ఒత్తిడి కారణంగా రాష్ట్ర మంత్రి తుమ్మల కార్యక్రమాలకు రావడం కుదరక తమను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాల్సిందిగా సూచించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నగరంలో ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. 32 డివిజన్ అవతార్ మెహర్ బాబా టెంపుల్ దగ్గర నుండి ప్రారంభమైన కార్యక్రమాలు 30, 31,33,35,48 డివిజన్లో ముగిసింది,స్థానిక ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ 46 డివిజన్ కార్పొరేటర్



కన్న%శీ% వైష్ణవి ప్రసన్న కృష్ణ, వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ బోజడ్ల, సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాళం సతీష్ , బూర్ల లక్ష్మీనారాయణ, తూములూరి నరసింహారావు, బొమ్మ ఉదయ్, అరవేపల్లి శివ, లక్కీ ఉపేందర్, దానల వెంకటరమణ, , రమేష్ గౌడ్, బొమ్మ శీను, బాలినే శీను,, గెల కృష్ణవేణి, లింగం పల్లి సైదులు దేవత దివ్య, ముద్దు కృష్ణ, శ్రీను, తురక వీరభద్రమ్ లిపిడుగు మల్లికార్జున్ పిడుగు ఉపేందర్, కురుమ లింగస్వామి, మహంకాళి మహేష్,గెల్ల కృష్ణవేణి, చట్టు మంగ, కాణిపాక విగ్నేష్ కమిటీ మహంకాళి మల్లికార్జున, కేశినేని రవి గంగారపు శీను,రెడ్డి, బుజ్జి, శ్రీరాములు రామారావు, తదురులు పాల్గొన్నారు.

# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ

### 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం అభినందనీయం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం గారు ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు కి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఇది మరవలేనిది ఇది చరిత్రలో నిలిచిపోయే విషయం ఈరోజు బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ జిల్లాలోని ఓ బి సి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయుటకు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పట్టణ మండల బ్లాక్ ఓ బి సి కాంగ్రెస్



నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సభ గురించి సన్నాహక సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొద్ది రోజులలో మన జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బీసీ ల సభను జయప్రదం చేయాలని అందుకు సమిష్టిగా భారీ జనసమీకరణ చేయాలని బ్లాక్, మండల, పట్టణ మరియు మండల ఓబీసీ సెల్ అద్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీ లో తీర్మానించినించటం అభినందనీయమని అన్నారు.

# సన్న బియ్యం పంపిణీ

### పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం మల్లారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్ ప్రారంభించి లబ్దిదారులకు స్వయంగా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు.. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని పొందేలా చర్యలు తీసుకుందని,ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు.. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తాగు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



# పెన్షన్ సవరణల బిల్లుతో పెన్షనర్లకు ప్రమాదం

**ఖమ్మం ప్రతినిధిద, (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతున్న పెన్షన్ సవరణల బిల్లుతో పెన్షనర్లకు తీవ్ర ప్రమాదం ఏర్పడబోతున్నదని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మరియు రాష్ట్ర కార్యదర్శి ఎం శరత్ బాబు ఆందోళన వెలిబుచ్చారు నేడు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పెన్షన్ సవరణల బిల్లును వెంటనే ఉపసంహరించాలని లేనిచో కేంద్ర రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఉద్యమ బాట చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షనర్లను పాత కొత్త పెన్షనర్లుగా విడదీయడం ప్రజాస్వామికమని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు విరుద్ధమని అన్నారు.. పెన్షన్ సవరణల బిల్లులో ఉద్యోగి పదవీ విరమణ తేదీ ఆధారంగా వారిని వేరు చేయడం పెన్షనర్ల హక్కులను హరించడమే అని అన్నారు పెన్షనర్ల పెన్షన్ కు కోతపెట్టే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయ లతో కలిసి అఖిల భారత స్థాయిలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడుతూ పెన్షనర్లకు అన్ని ప్రభుత్వ మరియు కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రైతు వైద్యం అందించాలని అందుకు పెన్షనర్ల బేసిక్ పే నుండి కొంత మొత్తాన్ని ఇవ్వటానికి అంగీకరించినప్పటికీ ప్రభుత్వం మీన వేషాలు లెక్కిస్తూ పెన్షనలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. ఖమ్మం జిల్లా మెడికల్ బోర్డులో డింగ్ లో ఉన్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను వెంటనే



మంజూరి చేయాలని ఖమ్మం నగరంలో ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల సాధన కోసం ఉద్యమం తప్పదని అన్నారు. జిల్లా కోశాధికారి డికేశర్మ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు ఉపాధ్యక్షులు బి ఉపేందర్ రావ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి సాంబశివరావు డి రఘుపతి రెడ్డి ఎస్ పూర్ణచందర్రావు పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. కార్యవర్గ సమావేశంలో కూసుమంచి నేలకొండపల్లి వైరా తల్లాడ ఏన్కూరు కల్లూరు సత్తుపల్లి పెనుబల్లి మధిర ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఓబీసీల దీక్షకు ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి సంఘీభావం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుండడం తీవ్ర విచారకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు అన్నారు.చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటూ హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్,రాష్ట్ర శాఖ అధ్యక్షులు పర్వతం సతీష్,ఓబీసీ స్టూడెంట్స్ జేఏసీ ఛైర్మన్ జక్కని సంజయ్ తదితరులు ఆమరణ దీక్ష చేపట్టారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఈనెల ఒకటవ తేదీ నుంచి కొనసాగుతున్న ఈ దీక్షా శిబిరాన్ని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు శుక్రవారం మధ్యాహ్నం సందర్శించి తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓబీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి నివేదించడాన్ని గుర్తు చేశారు.మహిళలతో పాటుగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు.అయితే, దీనికి ముందు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80ఏండ్లు సమీపిస్తున్నా కూడా ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమన్నారు.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ సందర్భంలో ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే




ఇవ్వాలని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో 42%రిజర్వేషన్స్ అమలునకు కేంద్రంపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడితే తమ పార్టీ బీఆర్ఎస్ రాజ్యసభలో సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్రలు హామీనిచ్చారు.ఈ దీక్షలో విప్లవ సామాజికవేత్త భండారి గంగాధర్, అంబేద్కర్ అజాదీ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి, సామాజిక విప్లవనేత గడ్డం మోహన్ రెడ్డి,రజక రిజర్వేషన్స్ పోరాట సమితి అధ్యక్షుడు కాపర్తి కుమార్ గార్గే,బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ, ఓబీసీ ఆజాదీకి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబైన నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం

**తల్లాడ, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి న్యూస్) :** లిశ్రీరామనవమి వేడుకలకు తల్లాడ మండలంలోని నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ముస్తాబైంది. ఈ సందర్భంగా రామాలయాన్ని అన్ని రంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దాతల సహకారంతో దేవాలయాన్ని నూతన అంగులతో ముస్తాబు చేశారు. ఈ దేవాలయాన్ని 1957 సంవత్సరంలో ఆనాడు నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం నారాయణరెడ్డి నిర్మించారు. రెడ్డెం నారాయణరెడ్డి సతీమణి బసవమ్మ కుమారులు రెడ్డెం రామ బసివి రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆలయ ధర్మకర్తలుగా పనిచేశారు. ప్రస్తుతం నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి ఆలయ ధర్మకర్తలుగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయాన్ని ఇరవై ఒక్క లక్షలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దేవాలయం చుట్టూ సోలార్ నిర్మాణం, రేకుల షెడ్డు, టైల్స్ ఏర్పాటు చేశారు. దేవాలయానికి రంగురంగుల కలర్లు వేసి నూతన శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. రామాలయంలో దేవతల విగ్రహాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆలయ పూజారి విఖనస చార్యులు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 6వ తేదీన శ్రీరామనవమి



పర్వదినం కావడంతో ఆలయంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తారు. వందల సంఖ్యలో వచ్చి కల్యాణ ఏర్పాట్లను చేస్తారు. స్వామివార్లకు అక్షింతలు వేసి తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు. శ్రీరామనవమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ పూజారి, ధర్మకర్తలు కోరారు.

# కూరకాయలు పండించే రైతులకు ఐడి కార్డుల పంపిణీ





**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** రఘునాథపాలెం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు సూచన ప్రకారం మండలంలో కూరగాయలు పండించే రైతులకు రైతు బజార్లో పంటను అమ్ముకోవడానికి మండలంలో పలు గ్రామాలను తిరిగి నిజమైన రైతుని గుర్తించి ఐడి కార్డులను మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,రఘునాథపాలెం పిఎసిఎస్ ఛైర్మన్ తాత రఘురాం, మార్కెట్ ఏవో శివరామకృష్ణ .మండల కన్వీనర్ దీప్లా.మండల సమన్వయ కమిటీ సభ్యులు. చెరుకూరి పూర్ణచంద్రరావు .బండి ఎంకన్న, ప్రసాద్,రామ్మూర్తి,రాము, మంగీలాల్,రమేష తదితరులు పాల్గొన్నారు

# యాసంగిలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఖమ్మంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

**టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ను వెంటనే చెల్లించాలి**

**2017,2021 పే స్కేల్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి**

**ఈపీఎస్ కాంట్రిబ్యూషన్ చెల్లించాలి,హయ్యర్ పెన్షన్ కు అర్హత కల్పించాలి**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తూము నరసింహారావు,జె.నాగేశ్వరరావు ల డిమాండ్ ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం దశాబ్దాల పాటు చాలీచాలని జీతాలతో పనిచేసి వయసు పరిమితులు రీత్యా ఉద్యోగ విరమణ చేసిన తమకు జీవనం భారంగా మారిందని ఆర్టీసీ సంస్థ నుండి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (అప్రా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూము నరసింహారావు,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జె.నాగేశ్వరరావు లు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటి యు అనుబంధం) డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో తూము నరసింహారావు,జె నాగేశ్వరరావు లు మాట్లాడారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ధర్నా కార్యక్రమంలో నరసింహారావు, నాగేశ్వరరావు లు ప్రసంగిస్తూ,గత మూడు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంటు ను వెంటనే చెల్లించాలని,2017,2021 వేతన సవరణ బకాయిలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని,అదేవిధంగా ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్(ఈపీఎస్) బకాయిలను చెల్లించి విశ్రాంత ఉద్యోగులందరూ హయ్యర్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని,రిటైర్డ్ ఉద్యోగుల భార్యా భర్తలు ఇద్దరికీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి అనుమతించాలని,రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ (ఆర్ఇఎంఎస్)లో ఉద్యోగి మరియు స్పౌజ్ వైద్యానికి ఉమ్మడిగా 20 లక్షల వరకూ పెంచాలని,విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ 9000 ల రూపాయలు గా నిర్ణయించాలని,ఈపీఎఫ్ చెల్లింపుకు కరువుభత్యం,వేతన ఒప్పందాలను లింకు చేయాలని,హయ్యర్ పెన్షన్ కోసం ఈపీఎస్ డబ్బులు చెల్లించినప్పటికీ హయ్యర్ పెన్షన్ పొందలేని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని,హయ్యర్ పెన్షన్ కోసం డిమాండ్ నోటీసు వచ్చి తెలియక అవకాశం కోల్పోయిన వారికి మరొక అవకాశం కల్పించాలని, ఆర్టీసీ ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత ఏ విధమైన ప్రభుత్వ పెన్షన్ లేనందున రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ తెల్లరేషన్ కార్డులు,ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ డిపో మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) వీరన్నకు అందజేశారు.ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ,చాలీచాలని జీతా లతో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం అంకితభవంతో పనిచేశామని,మేము పని చేయడానికి మా కుటుంబ సభ్యులు కూడా సహకరించి వారూ త్యాగం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ చేసి వృద్ధాప్యంలో ఉన్న మాకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లిం చాలని, యాజమాన్యం వెంటనే విశ్రాంతి ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపు నిచ్చిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి విశ్రాంత ఉద్యోగులందరి తరపున తోకల బాబు ధన్య వాదాలు తెలిపారు. భవిష్యత్తు లోనూ విశ్రాంతి ఉద్యో గుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆందోళనల్లో పాల్గొనటానికి అందరూ సిద్ధంగా ఉండాలని విశ్రాంతి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజినల్ సహాయ కార్యదర్శి వి.రమేష్ డిపో కమిటీ అధ్యక్షులు పగళ్లపల్లి నరసింహారావు,సహాయ కార్యదర్శి గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి,ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దెల బాబు,నాయకులు ఖయ్యూం,యండి గౌస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్.వీరభద్రయ్య,కీసర వెంకటరెడ్డి,ఆకుతోట శ్రీనివాసరావు,రంగా రామారావు,కె.మధుసూధన రావు,ఉ ర్లు గొండ వెంకన్న, బాషా, యండి అహ్మద్, చుట్టకుదుళ్ల రఘు, పొగాకు వెంకటకృష్ణ, గురు బ్రహ్మ చారి, వరయ్య, జె.వెంకటేశ్వర్లు, ఎఆర్ ప్రసాద్, పి.ఆర్. వి రావు, ఎన్ఎన్‌రావు,ఏఎస్‌రావు, కేఎస్ రావు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలం అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు, ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారాపేలకు



పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌళిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశా లల్లో కల్పించడం జరుగుతుందని, క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంటహో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలి

### తహశీల్దార్ కు వినతి పత్రం

### భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ

పెనుబల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యర్యంలో శుక్రవారం పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం భాజపా అధ్యక్షులు బొర్రా నరసింహరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ప్రతీ పౌరుడికి రేషన్ బియ్యాన్ని ఉచితంగా అందిస్తుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం తామేదో సొంతంగా రాష్ట్ర ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. పెనుబల్లి మండలంలోని ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని, ప్రతి నెల ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం వివరాలను బిల్లుల ద్వారా ప్రతి లభ్యదారునికి



తెలియజేయాలని పెనుబల్లి మండలం తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్, నాగ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కామెంట్స్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దు.రాష్ట్రంలో మిల్లర్లు రైతుల వద్ద ధాన్యం కటింగ్ పెడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.అరకేజీ ధాన్యం తరుగు తీసినా కేసులు పెట్టి జైలుకు పంపాలి.పేదల సమస్యలు పరిష్కారం కోసం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాం.ఆనాటి ప్రభుత్వ పెద్దమనిషి 7లక్షల 19 వేల కోట్ల అప్పులు చేసి పోయాడు.రైతును రాజుచేయలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టింది.- రూ.20వేల 6వందల కోట్ల రూపాయలు,25లక్షల65వేల మంది రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతు బంధు రూ.10వేలు ఇస్తానని ఇవ్వలేక పోయారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత 12వేలు రైతు భరోసా ఇస్తున్నాం- వరి వేస్తే ఊరే అని రైతులను గత ప్రభుత్వ పెద్దమనిషి హెచ్చరించారు.ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధర తో పాటు రూ.500 బోనస్ ఇస్తుంది.ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న శ్రీరామనవమి




తర్వాత ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకతీతంగా కట్టించి తీరుతాం గత ప్రభుత్వం చేసిన అప్పులను వడ్డీలు కట్టుకుంటూ మరొక పక్క అభివృద్ధి, సంక్షేమం వెనుక పడకుండా చేస్తున్నాం అన్నారు.

## రామాలయం మరమ్మతులకు ఆర్థిక సహాయం 75 వేల రూపాయలు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి)** కోయచలక, రేగులచలక ఉమ్మడి దేవాలయం అయిన రామాలయం లో సీతారామ కళ్యాణం జరిగే ప్రదేశం లో ఫ్లోరింగ్ పూర్తిగా డ్యామేజ్ అవటం జరిగింది. ఆ మరమ్మతు లకు గాను సీతారామ కళ్యాణం జరపవలసిన వస్తుంది, దాన్ని గమనించిన రేగులచలక మాజీ ఉప సర్పంచ్ నున్న వెంకటేశ్వరావు, పాడైపోయిన ఫ్లోర్ ను తీసి మరల అక్కడ కాంక్రీట్ తో కొత్త ఫ్లోర్ ను వేపించారు . ఇందుకు గాను ఖర్చు 75.000/- కావటం జరిగింది. దానికి అయిన ఖర్చు లో 60.000/- రూపాయలు నున్న వెంకటేశ్వరరావు పెట్టుకోగా, 15000 రూపాయల వఇటుకల 45 సిమెంట్ కట్టలను కాంపాటి వెంకట్ ఇచ్చారు. గ్రామంలోని గుడి వద్ద శుక్రువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. రామాలయం గుడి వరమతులకు సహాయం చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు కమిటీ గుడి కమిటీ సభ్యులు.

## ట్రాఫిక్ అంతరాయం కలగడం వల్ల 5000 రూపాయలు జరిమానా విధించిన మున్సిపల్ అధికారులు




**ఖమ్మం ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధి లోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో పండ్ల వ్యాపారులు రోడ్డు మీద పండ్లు పోసి అమ్ముతున్నందున వాహనదారులకు ఇబ్బంది కలగడంతో పాటు ట్రాఫిక్ జామ్ అవుతుంది అందువల్ల ఆ పండ్ల వ్యాపారులకి మున్సిపల్ అధికారులు 5000 రూపాయల జరిమానా విధించి ఆ పండ్ల వ్యాపారులను అక్కడ నుంచి పంపించిన మున్సిపల్ అధికారులు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వ్యాపారులకు ఇదేవిధంగా జరిమానా విధిస్తామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు పరిశీలన

### రేషన్ షాప్ లు తనిఖీ చేసిన తహసీల్దార్ జి.సుధీర్

**తిరుమలయపాలెం, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి :** రేషన్ షాపులలో ఏటువంటి అవకతవకలు జరగకుండా సన్న బియ్యం ప్రజలకు అందించాలని మండల తాహసిల్దార్ జి సుధీర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ముందుగా ఆయన తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు, తిరుమలాయపాలెం, కాకరవాయి గ్రామాలలోని రేషన్ షాపులలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ విజయ్ బాబు తో కలసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా కొత్త రేషన్ కార్డ్స్ దరఖాస్తులను పరిశీలించారు. గతంలో స్టాక్ రూపంలో ఉన్న దొడ్డు బియ్యాన్ని సివిల్ సప్లై గోడౌన్ కు తిరిగి పంపిస్తామని, రేషన్ షాపులలో దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లయితే అధికారులకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవర్ రేసు వీరయ్య పాల్గొన్నారు.



# ఈతలకు వెళుతున్నారా జాగ్రత్త

### ఎస్ ఐ డి.హరిత



**కల్లూరు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి) :** వేసవి సెలవులు రావడంతో కొందరు విద్యార్థులు ఎండ తాపంతో ఆగలేక కాలువలు బావులు కుంటలు చెరువులలో ఈతకు వెళుతుంటారు.ఆ తరుణంలో ఈతరాక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో జరిగాయి.అందుకే పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని ఎస్సై డి.హరిత అన్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారం నుంచి ఎండలు మండుతున్న తరుణంలో అదేవిధంగా ఎన్ ఎస్ పి కాలువ నీరు నిరంతరం పారుతున్న తరుణంలో బావులు కుంటలు చెరువులు నిండుకుండలా ఉండటం వలన వాటిలోకి కొంతమంది వేసవి తాపం తీర్చుకొనుటకై ఈతకు వెళుతున్నారు.అలా వెళ్లటం వలన ఈతరాక,మరేదైన ఇబ్బందితో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉన్నాయి కాబట్టి పెద్దలు పిల్లలను ఈతకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంచి వారిని రక్షించుకోవాలన్నారు.వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు,ఈత నేర్చుకోవడానికి మరి కొందరు, సరదాగా గడిపేందుకు ఇంకొందరు నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు.ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాత విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది.కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారితీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే చీకట్లోకి నెట్టివేస్తున్నది.నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది.ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు.నీటి విషయంలో అవగాహన లేకపోవడం,తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక,ఈత రాకున్నా నీటిలోకి దిగడం,ప్రవాహ నీటిలో ఈత కొట్టడం,చెరువులు,బావులు, కాలువల్లో ఈత పేరుతో ప్రయోగాలు చేయడం,చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు.ఇలాంటివి జరగకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు.పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు,యువకులు చెడు వ్యసనాలవైపు పరుగులు పెడుతున్నారు.అందుకే పిల్లలను అనుక్షణం గమనిస్తూ సక్రమమైన మార్గంలో నడుచుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు.

**ఈ విధంగా ప్రాణాలు కాపాడుకుందాం**

ఎవరైనా నీటిలో మునిగిన సమయాల్లో ఒడ్డున ఉన్న వారు గమనిస్తే వెంటనే వారిని ఒడ్డుకు చేర్చి శ్వాస ప్రక్రియను గమనించాలి.బాధితుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే నోటి నుండి గాలిని పంపించే ఏర్పాట్లు చేయాలి. చాతిపై రెండు చేతులతో ఒత్తిడి చేస్తూ శ్వాసక్రియ సరిగ్గా జరిగేలా చూడాలి.నీళ్లు మింగితే వెల్లకిలా పడుకోబెట్టి పొట్టను నెమ్మదిగా ఒత్తిపడుతూ నీటిని నోటి ద్వారా బయటకు వెళ్లేలా చేయాలి.నీళ్లు కక్కించిన తర్వాత బాధితుడిని కుడివైపు తిప్పి పడుకోబెట్టాలి. శ్వాస తీసుకునే విధానాన్ని పరిశీలించాలి. శ్వాసతీసుకో వడంలో ఇబ్బంది ఉన్న,స్పృహ లేకున్నా వెంటనే సమీపంలోని దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందేలా చూడాలని ఆమె తెలిపారు.



